REGD. NO. A 18   విడి ప్రతి 0-20 న. పై   శుక్రవారం 25-5-62

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడు

సంపుటి 34 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 21



తమ మిగులు విద్యుత్తును పొరుగురాష్ట్రాలకు సరఫరా చేయగలమని మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. —వార్త

ఆంధ్ర రాజకీయాలు

* యౌవనోత్సాహంగల సంజీవరెడ్డి 50వ జన్మదినం
* కౌన్సిళ్ళనిర్మాణోద్దేశ్యం నెరవేరుతున్నదా?
* అధికార్లతో జరిగిన ఆంధ్రకేసరి అస్థినిమజ్జనం
* మద్రాసు విద్యుద్దానం ఆంధ్రనీటికోసం కాదుగదా!

కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారి 50వ జన్మ దినోత్సవం, 19 తేది, ఆంధ్రలో అత్య ట్టహాసంగా జరిగినది. శ్రీ సంజీవరెడ్డి గారు ఆనాడు శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిన గడిపారు.

శ్రీ సంజీవరెడ్డి గారిలోని పూర్వపు వారు, చిరపరిచయము, కలవాడనివారికి, ఈ జన్మదినోత్సవం ప్రారంభం చేయుటంటే, యూనై వున్నారేమోననిపిస్తున్నది!

ఇంత తక్కువ వయస్సులో అంత పున్నత పదవికిపోయిన ఆంధ్రుడు శ్రీ సంజీవరెడ్డిగారొక్కరేమోనని పిస్తున్నది. అంతేగాదు, పున్నత విద్యావంతులైన వారెందరో యిప్పటి వరకు అధిష్టించిన కాంగ్రెస్ అధ్యక్షపదవి, సామాన్యవిద్యావంతులైన శ్రీ సంజీవరెడ్డి పొందడంగూడా అపూర్వమే. రాష్ట్ర రాజకీయాలలోగూడా, తనకంటె సీనియర్లు ఎందరో



తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిన 50 వ జన్మదినోత్సవం జరుపుకున్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని పూలమాలతో అభినందిస్తున్న శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి (వారాదు)

పెండ్లి చేసుకొన్నారి ఎవ్వరూ సమ్మతించ సాధ్యం గాదు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతులు వెలిబుచ్చి నట్లు శ్రీ సంజీవరెడ్డి గారిని యువనాయకుడు క్రిందనే భావించేవారము. కాని ఈ జన్మ దినోత్సవంవల్ల శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన్ని నిరూపిస్తున్నా, యువకత్వాన్ని మాత్రం పోగొట్టు వుండగా, వారందరిని తెరమరుగున పెట్టి, ఎదురులేని నాయకుడు కాగలిగిన అదృష్ట వంతుడు శ్రీ సంజీవరెడ్డి గారే. అర్హతల విషయం ఎట్లున్నా, ఇంత అదృష్టానికి, అన కాలాలకు నోచుకున్న వ్యక్తి మనరాష్ట్రంలో ఈ తరంలో లేరు.

ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డికి అత్యధు, ఇక్కడూ కూడ సన్నిహితంగా యున్నటువంటి వ్యక్తి, ఈనాటి సంజీవరెడ్డి ఆనాటి సంజీవరెడ్డి గారన్నారు. వారిదృష్టి, ధ్యేయము, వరక అన్ని విధాలైనవని. ఆరాజకీయ వారి భావం. శ్రీ సంజీవరెడ్డి ఆ విధంగా తీర్చిదిద్దుతుంటే ఆంధ్రులు సంతోషించవలసిందే. అసలు అలాంటివారొక్క వారిలో తక్కువ వున్నారని అందరమూ పూహించాము. ముఖ్యమంత్రిగా ఈసారి వారి పరిపాలనగూడా చాల కట్టుదిట్టంగా, ప్రజాహితంగా వుండగల దనిగూడా ఆశించాము. కాని ఎంతవరకు సందిగా, వారిలో పూర్వాంశం పూర్తిగా పోలేదేమోననే భావాన్ని కమ్యూనిస్టు శ్రీ గొల్లా వెంకయ్యగారు అభినందించిన సంఘటన అందరిలో కల్గింది. పరిపాలనలో నిష్పక్షత విషయం ఎట్లున్నా, ప్రభుత్వప్రతిష్టను పున రుద్ధరించగలరని మాత్రం ఆశించవచ్చు.

సంకుచితమైన కక్ష, సాధింపు తత్వాన్ని వదలుకోగలిగితే, శ్రీ సంజీవరెడ్డి గారికి పూజ్య నాయకత్వం కాగలదు. అది ఆంధ్రరాష్ట్రా నికి అదృష్టమే కాగలదు.

శ్రీ సంజీవరెడ్డి ఈవిధంగానే మరెన్నో యేళ్లు జన్మదినోత్సవాలు జరుపుకోవాలి!

* * *

శాసనసభనుండి ప్రత్యక్షంగా ఎన్నికో బడవలసిన కౌన్సిల్ స్థానాలలో, కాంగ్రెస్ వారి యోవికి అవకాశముండే ఆరుస్థానాలకు అభ్య ర్థుల నిర్ణయం జరిగిపోయింది. అందులో నాలుగు ఆంధ్రకు, రెండు తెలంగాణాకు కేటాయించారు. ఆంధ్ర నాలుగులో ముగ్గురు పాతవారు (గొట్టిపాటి బ్రహ్మయ్య, మల్లిపూడి పళ్లంరాజు, వెంకటకృష్ణ స్వ); ఒక్కరు కొత్తవారు (కె. వెంకటశెట్టి).

శ్రీ వెంకటశెట్టి డోన్ శాసనసభ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధ్యక్షునికై త్యాగంచేసిన వ్యక్తి. అంటే రెండవ "బలరామరెడ్డి" అన్న మాట. దానికి కృతజ్ఞతగా శ్రీ సంజీవరెడ్డి శ్రీ వెంకటశెట్టి కౌన్సిల్ పదవికి అవకాశం కల్గిస్తున్నారు. అది శ్రీ సంజీవరెడ్డి గారి వ్యక్తిగత ధర్మం.

కాని వివిధరంగాలలో ప్రతిభావంతులు, అనుభవజ్ఞులైనవారికొరకు వుద్దేశింపబడిన కౌన్సిల్లు, ఆ వుద్దేశ్యానికి అనుగుణంగా ఏర్పడకుండా ఉన్నా అట్లే సంకేతం కలుగు తున్నది. ఇది కేవలం రాజకీయ స్వార్థాలకు, ప్రలోభాలకు వుపయోగింపబడుతున్న దేమోననే అనుమానంగూడా కలుగుతున్నది. అటువంటి పరిస్థితులలో వీటివల్ల ప్రజలమీద వ్యయభారం ఎందుకని ఏమైనా కౌన్సిల్ల ప్రయోజనాన్ని గూర్చి, నిర్మాణపు వుద్దేశ్యం ఎంతవరకు నెరవేరుతున్నదనే విషయాన్ని గూర్చి పరిశీలన జాగరం సాగుతుంది.

* * *

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారు అస్తమించి నాలుగేండ్లయినా, వారి అస్థికలకు యింతవరకు ముక్తి రాలేదు. ఎట్టకేలకు ప్రభుత్వ లాంఛనాలతో హైదరాబాదు మూసీ సంగమంలో ప్రభుత్వ లాంఛనాలతో నిమజ్జనం జరిగింది. ఇంతవరకు సంతోషమే.

కాని ఈ కార్యక్రమంలో అధికారులు తప్ప మంత్రులుగాని, లేక కాంగ్రెస్

—కొరవ 7-వ పేజీలో

ఫోన్ : 280   ::   గ్రాము : నిర్మల

అప్పటికప్పుడే తయారుచేయు

నిర్మల

స్పెషల్ కాఫీపొడి

రుచి చూడండి

★ ★ ★

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు ★ నెల్లూరు

27-5-62 తేది
అష్టమ వార్షికోత్సవ
సందర్భమున
తమ అభిమాన భోక్తలకు
నెల్లూరు
శ్రీ
రమణా విలాస్
శుభాకాంక్షలు

* * * *

నవ్య రుచులతో
కాఫీ-ఫలహారాలు

చవులూరించే
వంటకాలు

పత్యసో పేతమైన
భోజనము

మా భోక్తలకు
సదా అందించగలము.

మీ ఆదరాభిమానాలను
కాంక్షించు,

భవదీయ,
చేజర్ల చెంచురెడ్డి,
రమణవిలాస్

టెలిఫోన్ : 13.

నెల్లూరు డి. ము. కోర్టులో

E. P. 335 of 61 S. Os. 297 of 57.


[illegible] కోదండరామిరెడ్డి —వాది.

[illegible]—ప్రతివాదులు.

[illegible] నెల్లూరు [illegible] రూ. 108 [illegible] 265/A. A1 [illegible] 1-44 [illegible] 265/B.2 [illegible] 0-16 [illegible] 11-6-62 [illegible] 11 [illegible]

—సర్కారు పాట రూ. 3000/- రూ.

—యం. మల్లిఖార్జునరావు-అడ్వకేటు.



పెండ్లికట్నం రూ. 58 లు

[illegible] శ్రీ [illegible] రామిరెడ్డి పుత్రిక సౌభాగ్యవతి [illegible], శ్రీ [illegible] రంగారెడ్డికి జరిగిన వివాహ సందర్భంలో వధూవరుల కట్నంగా 'జమీన్ రైతు'కు రూ. 58 లు విరాళమిచ్చి ప్రోత్సహించినందుకు ధన్యవాదములు.

నూతన దంపతులకు పరమేశ్వరుడు సర్వ శుభములు చేకూర్చుగాక! —సం. జ. రై.

జమీన్ రైతు

శ్రీ శుభకృత్ వైశాఖ బహుళ పక్షం
25-5-1962 శుక్రవారం

కేరళ మంత్రివర్గం

కేరళలో కాంగ్రెస్ — ప్రజాసోషలిస్టుపార్టీ మంత్రివర్గం కొనసాగడమా, రద్దుకావడమా అనేది జూలైలో జరిగే అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సమావేశం తేల్చివేస్తుంది. కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గం రద్దుగావింపబడి, మూడుపార్టీల మిశ్రమ మంత్రివర్గం ఏర్పడిననాటినుండి దాని పరిస్థితి దినగండంగా వుంటుంది. ఈమిశ్రమ మంత్రివర్గంలో ఒక భాగస్వామియైన ముస్లింలీగ్ బలవంతాననే అయినా - ఈ పాటికే తప్పుకున్నది. ఇక రెండుపార్టీల ప్రభుత్వం మాత్రం నిల్చివున్నది.

ప్రజాసోషలిస్టుపార్టీతో కలసి మంత్రివర్గాన్ని నిర్వహించడం ఆ రాష్ట్రంలో కాంగ్రెసుకు ఏ మాత్రం అంగీకారంగా వుండుటలేదు. ఎప్పటికప్పుడు విడిపోయేంత తీవ్రంగా విభేదాలు వుత్పన్నంగావడం, తాత్కాలిక సర్దుబాట్లతో సమసిపోవడం జరుగుతున్నది. తరచు తలెత్తుతున్న ఈ విభేదాలు తొలగిపోతూ మిశ్రమ మంత్రివర్గం ఈ శాసనసభ కాలపరిమితి వరకు వుంటుందో లేక మధ్యలోనే పూడుతుందో చెప్పలేము.

మిశ్రమప్రభుత్వాన్ని ప్రజలుకోరారు కాబట్టి, ప్రజాస్వామ్యయుతంగా అది కొనవరకు కొనసాగాలని కొందరివాదం. కాని ముస్లింలీగ్ వైదొలగిన తర్వాత, ఆ ప్రజాస్వామ్య సూత్రానికి కాలదోషం పట్టిందేమోనని పిస్తున్నది. కాని ఖాళీగా వున్న ఒక్క స్థానమూ కాంగ్రెసుకు రాగలదని ఆశించినా, 127 మందిగల ఆ శాసనసభలో దానిబలం 64 అవుతుంది. చాలిచాలని ఆ బలంతో కాంగ్రెస్ ఒక్కటే సుస్థిరమైన మంత్రివర్గాన్ని ఏర్పరచగలదా? మంత్రివర్గంనుండి అంపకాలు కాకదే ప్రజాసోషలిస్టులు కమ్యూనిస్టులతో చేతులుకలపకుండా వుండగలరా? ఒకవేళ ఏ పార్టీకి బలంలేనప్పుడు క్రొత్తఎన్నికలకు ఆ ప్రజలు సిద్ధంకాగలరా? ఈ అన్ని ప్రశ్నలమీద కేరళ మిశ్రమ మంత్రివర్గసమస్య ఆధారపడివుంటుంది.

అధికసంఖ్యాకులైన కాంగ్రెస్‌వారులు మంత్రివర్గంలో రెండవస్థానంలో వుండడం; అల్పసంఖ్యాకులైన ప్రజాసోషలిస్టులు అధిపత్యం వహించడం మంత్రివర్గ అస్థిరతకు మూలకారణం. అదీ కాక, ప్రజాసోషలిస్టులు ముఖ్యమంత్రి కేవలం స్వతంత్రుడుగా, సర్వాధికారిగా వ్యవహరించడం గూడా విభేదాల తీవ్రతకు మరొక కారణంగా వుంటుంది.

మూడేళ్లకే మరలా కేరళ ప్రజలమీద క్రొత్త ఎన్నికలను రుద్దడం అభిలషణీయంకాదు. ఆ రాష్ట్రంలో కమ్యూనిస్టుల పలుకుబడి క్షీణించలేదు. ఈ విషయం మొన్నటి పార్లమెంటు ఎన్నికలలో రుజువైంది. అలాంటప్పుడు కాంగ్రెస్-ప్రజాసోషలిస్టు వర్గాలు విడిపోవడం ప్రమాదకరం. వీరు విడిపోవడమంటే, కమ్యూనిస్టు ప్రభుత్వ విముక్తికి గావించిన పోరాటం నిష్ప్రయోజనం గావించడమే అవుతుంది. అది ఇటు కాంగ్రెసుకు గాని, అటు ప్రజాసోషలిస్టులకుగాని, లేక ఆపోరాటంలో పాల్గొన్న ఇతరవర్గాలకుగాని సమ్మతకరంకాదని భావిస్తాము. అందువల్ల ఆమిశ్రమ మంత్రివర్గం చివరివరకు కొనసాగుటకు మార్గాలన్వేషించడం అవసరం. దానికి, మిశ్రమ మంత్రివర్గంలో పెద్ద భాగస్వామిఅయిన కాంగ్రెసు మంత్రివర్గానికి అధిపత్యం వహించడం, ప్రజాసోషలిస్టులు మంత్రివర్గంలో వుండి సహకరించడ మొక్కటే, మిశ్రమ మంత్రివర్గ పతనాన్ని నిరోధించగల ఉత్తమమార్గమని మా అభిప్రాయం. దీనికి ప్రజాసోషలిస్టులు సమ్మతించడం ఆ రాష్ట్రంలో వారి భవిష్యత్తుకు, ప్రజాస్వామ్య భవిష్యత్తుకు గూడా మంచిది.

పెండ్లిండ్లు

(9వ పేజి కొరవ)

తేది, [illegible] వధూవరులకు వివాహం జరిగింది.

విష్ణుప్రియ-వెంకటరామరెడ్డి

[illegible], పెద్దరైతు శ్రీ [illegible] కోదండరామరెడ్డి [illegible] సౌభాగ్యవతి విష్ణుప్రియను; జస్టిస్ పార్టీ [illegible] వారి శ్రీ వెంకటరామరెడ్డి గారికిచ్చి, 10 తేది, శ్రీ [illegible] మహోత్సవం జరిపారు. మంత్రి శ్రీ ఎ. సి. [illegible] పెద్దపెద్దవారంతా [illegible] వచ్చి [illegible] దీవించారు.

శ్రీ కోదండరామరెడ్డి [illegible] కావించారు.

కృష్ణమూర్తి-లక్ష్మీకాంతమల

ఇందుకూరుపేట హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ రామనాథశర్మ గారి కుమారుడు శ్రీ పి.సి. కృష్ణమూర్తి బి. కాం.(ఆనర్సు) ఎ.సి.ఎ. కి, శ్రీ రాళ్లపల్లి [illegible] శాస్త్రిగారి పుత్రిక సౌభాగ్యవతి లక్ష్మీకాంతమలకు [illegible] గోదావరిజిల్లా [illegible]పేటలో ఏప్రిల్ 24 తేది పెండ్లి జరిగింది.

చంద్రశేఖరరెడ్డి-రమాకాంత

గూడూరు మైకా వ్యాపారస్థుడు, [illegible] రాజకీయ [illegible], రంధ్రాన్వేషణాసక్తుడు శ్రీ [illegible] దశరథరామరెడ్డి సోదరుడు, విద్యార్థియగు శ్రీ చంద్రశేఖరరెడ్డికి, [illegible] శ్రీ [illegible]రెడ్డి [illegible] రెడ్డి పుత్రిక సౌభాగ్యవతి రమాకాంతకు, గత 22 తేది, వధూగృహమున వివాహము జరిగింది.

[illegible] అవసరంలేకుండా [illegible]రెడ్డికి [illegible] ఇంటి అల్లుళ్ళు దొరకడం విశేషం.

శ్రీనివాసరావు-పద్మావతి

ఇందుకూరుపేట సాంఘిక విద్యాప్రచారకుడు (ఎస్. ఇ. ఓ.), [illegible] వాస్తవ్యుడు శ్రీ [illegible] వెంకటరమణయ్య గారి పుత్రుడు చిరంజీవి శ్రీనివాసునకు, [illegible] శ్రీ పి. [illegible] గారి పుత్రిక సౌభాగ్యవతి పద్మావతికి, గత 20 తేది రాత్రి, నెల్లూరు [illegible]పేట [illegible] వివాహం జరిగింది.

వజ్రావతి-యుగంధర్

పై మహోత్సవములో శ్రీ [illegible] వెంకటరమణయ్య [illegible] సౌ. వజ్రావతిని, చిరంజీవి [illegible] యుగంధరునకిచ్చి పెండ్లి చేశారు.

ఆదినారాయణరెడ్డి-సులోచన

[illegible] శ్రీ [illegible] వెంకటరమణారెడ్డి గారి [illegible] ఆదినారాయణరెడ్డికి, [illegible] శ్రీ [illegible] దశరథరామరెడ్డి [illegible] సౌభాగ్యవతి [illegible] గత 20 తేది, [illegible]పేట [illegible] వివాహ మహోత్సవం జరిగింది.

అధికపంటకు భూమిసత్తువకు

— యెల్లప్పుడూ —

ప్యారీ కం పెనీ వారి

సూపర్ ఫాస్ఫేటు - బోన్‌సూపరు -

అమోనియా ఫాస్ఫేటు, అధికముగా వాడండి.

— దొరకు చోట్లు —

డిస్ట్రిబ్యూటర్లు:-

నెల్లూరు - ది ఆంధ్రా బోన్‌మీల్ కంపెనీ.
కొడవలూరు - ది ఆంధ్రా బోన్‌మీల్ కంపెనీ.
గూడూరు - నరసింగరావుపేట (సబ్‌డీలరు)
దంపూరి పెంచలరెడ్డిగారు

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

లోకోద్ధారకులను పరిధిద్దేభారం పైన వేసుకున్న రస్సెల్

ప్రశాంతం ఉంటుందా, ఊడిపోతుందా అన్న సంశయం శాశ్వతికంగా తొలగింది. లోకోద్ధారకుల గుట్టు బయటపడింది (తమ బండారాన్ని తామే యిదివరకే బయటపెట్టుకున్నారు) కటకటాల యాత్రానికి ప్రాధాన్యం వచ్చింది.

అందువల్లనే, థాయిలాండులో (ఇది పూర్వపు సయాం దేశం. దీని ప్రక్కనున్న లావోస్, కంబోడియా, ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం అన్నీ పూర్వము ఫ్రెంచి ఇండోచైనా భాగాలు) అమెరికా సేనలు దిగితే, అది అవసరమని బ్రిటిష్ సమర్థించారే గాని ఉద్యమం — మౌలిక వ్యాఖ్యానం చేయలేదు. నేటి ప్రశాంత పరిస్థితికి యిది బారామీటర్ అని చెప్పవచ్చును.

నేడు నిజంగా యుద్ధం రావటానికి ప్రత్యేక సమస్యలేమీ లేవు. ప్రతిపక్ష సమస్య (బెర్లిన్ గొడవతో సహా) పరిష్కారానికి లొంగేదే. అసలైన సమస్య అమెరికన్లు, రష్యన్లు అనరు వారు లు, లోకోద్ధారకులన్న; వీటికి విరుగుడును ఇతరులు కనిపెట్టినప్పుడు లోకం చల్లబడుతుంది.

లేకుంటే పరస్పరం భీతి చేయుద్ధం ప్రశాంతానికి రాకన్నా, జగడాలేకం తప్పవు.

ఏమైనప్పటికీ, ఏ నిమిషానికా నిమిషం జాగ్రత్తగావుండి, ఏ సమయంలో ఎవరిని ఎత్తిపారేసింది ఖండించకపోతే లోకోద్ధారకులెవరైనా ఈ లోకాన్ని సారకాలుష్యం ఉన్మాదంలోకి ముంచివేస్తారు. ఎందువల్లనంటే, లోకోద్ధారకుల చెప్పుచేతలలో తమ ఉన్మాదస్థితిని మహా జాగరూకతగా విస్తరించి సలహాలివ్వగల విజ్ఞానులున్నారు. తమకు ఉపయోగించని సలహాలివ్వనివారికి అజ్ఞాతవాసం, శృంఖలంగం తప్పవు; కొన్ని సందర్భాలలో వారి మెడలమీద తలకాయలుండటం కూడా కష్టమైపోతుంది. ఐతే, 'తలయూపా మాతీయా గొడుగుట' జ్ఞాపనీయమో, 'తలతిరుగుట'యే ప్రశంసనీయమో పాఠకులే యూహించుకొందురు గాక! కాని, లోకోద్ధారకుల శక్తి మారినప్పుడు, లేక వారికి భూతదయా పశ్చాత్తాపాలు లేశం కలిగినప్పుడు, వెనుక 'తలయూపా మాతీయా గొడుగిన' వారిని పునఃగౌరవించటం జరుగుతుంది. తలయే తెగిపోతే, కీర్తిశేషులనీ, లోకమాన్యులనీ సమాధిలో వున్న వానికి బిరుదములు సంప్రాప్తమవుతవి. దహనం కాక ఖననం చేసివుంటేనే? (ఆ దేశాలలో ఖననమే అధికం; ఆరోగ్యశాస్త్రానుసారం దహనమే శ్రేష్ఠమని ప్రాజ్ఞులు ఇప్పటికిప్పుడే అంగీకరిస్తున్నారు). ఇటీవల అమెరికాలో అధ్యక్షుడు స్వయంగా సన్మానించినవారిలో పూర్వం తిరస్కరించబడిన విజ్ఞాని ఓపెన్‌హైమర్ కన్పించెను. ఇంతకూ చెప్పవచ్చిందేమంటే లోకోద్ధారకులను 'అరెస్టు' చేయగల శక్తి అవసరం.

అభాగాన్ని పశ్చాత్తాపహీ, తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ (ఈ శతాబ్ది మానవాలిని ఈ పుణ్యపురుషుడు చిరకాలపరచినందుకే) తంపైనే

—తరువాత 11-వ పేజీలో



వాకాడుహోస్టలు నిర్వాహకుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి సపరివారంగా ఇటీవల భారతదేశ సందర్శనంగావించి, ఢిల్లీలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, కేంద్రమంత్రులు, తదితర ప్రముఖులను కలసుకొన్నారు. అనాడు ఉపరాష్ట్రపతిగావుండిన డాక్టరు రాధాకృష్ణన్‌తో ముచ్చటిస్తున్న శ్రీ బాలకృష్ణారెడ్డిని పైచిత్రంలో చూడవచ్చు.

ఈ వారంలో మన దేశం

క్రొత్త సాంప్రదాయం

రాష్ట్రపతి అయినవెంటనే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్ని క్రొత్త సాంప్రదాయాలను ప్రవేశపెడుతున్నారు. కేంద్ర మంత్రులతో, రాజధానిలోని విదేశ రాయబారులతో, సుప్రీంకోర్టు జడ్జీలతో, ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో, ఆడిటర్ జనరల్‌తో, మంత్రిత్వ శాఖల అధికారులతో యీ పదేండ్లు గడపాడి కాలాన్ని, సాన్నిహిత్యం పెరుగవలదా. ఎవరికి కావలసివచ్చినా తన సహాయ సలహాలనందివ్వడానికి ఆయన సంసిద్ధత వెల్లడించారు. భారత రాజ్యాంగాధినేత యీ విధంగా గౌరవమర్యాదలు పాటించకుండా వ్యవహరిస్తున్నారని కొందరు సాంప్రదాయవాదులకు ఆశ్చర్యకరంగా కనుపించవచ్చునేమోగాని, ఆయన నిరాడంబరతకు, సౌజన్యానికి ప్రబలనిదర్శనం.

ప్రముఖులలో ప్రముఖులకు మాత్రమే ప్రవేశించే అవకాశంలేని రాష్ట్రపతి భవనాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులో చేశారు శ్రీ రాధాకృష్ణన్. అంతేగాదు, ముందు అనుమతిని పొందనిదే చూడ అవకాశం లేని రాష్ట్రపతి దర్శనాన్ని, వారంలో రెండురోజులు ఎవరైనాసరే, చేసుకొనే స్వేచ్ఛను సామాన్య ప్రజలకు కల్గించారు శ్రీ రాధాకృష్ణన్. ఈ మార్పులు చిన్నవి కావు; సామాన్యమైనవి కావు. రాష్ట్రపతి భవనాన్ని సామాన్యులకు సన్నిహితం చేసిన శ్రీ రాధాకృష్ణన్ అభినందనీయుడు.

ప్రతిదినమంగా దాదాపు 300 మంది సామాన్యులు రాష్ట్రపతిని సందర్శించి వెళుతున్నారు. ఈ ప్రథమ జన సందర్శనం అనుభవాలు చాల విచిత్రంగా వున్నవి. కొందరు అభినందనలందజేయుటకు రాగా, మరికొందరు తమ చిక్కుల నుండి రక్షింపమని విజ్ఞాపనలు చేసేవారు, ఇది లేఖ కావాలని కోరేవారున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, కవులు కూడా సందర్శించినవారిలో కలరు. కాని వీరందరికంటె ఉత్తరప్రదేశ్ సీతాపూర్ వాస్తవ్యురాలు శ్రీమతి సావిత్రా పూజారి, తదుపరిగా సహాయమర్థించకుండా, ప్రజల జీవనభారాన్ని తగ్గించుటకు ఆహార పదార్థాల ధరలను రాజా తగ్గించాలని చేసిన విజ్ఞప్తి, అంతరిస్పాదయాలను కదిలించిందట. సామాన్య ప్రజల కష్టనిష్ఠూరాలను తెలుసు

—తరువాత 12-వ పేజీలో.

నాగరికత తెలిసినవారు



రాయవరపు శంకరయ్యా అండ్ సన్సు,

CLOTH MERCHANTS

ట్రంకురోడ్డు టెలిఫోన్: 138 నెల్లూరు

ఇతర జిల్లాలు

చిత్తూరు లోక్‌సభ బైఎలక్షన్

చిత్తూరు లోక్‌సభ ఉపఎన్నికలో పోటీ చేయుటకు చివరకు శ్రీ టి. యన్. విశ్వనాథ రెడ్డిగారినే కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించి నట్లు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ప్రకటించారు.

సాధారణపరిస్థితులలో అయితే కాంగ్రెస్ టికెట్ కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చేవో, దానిని సంపాదించేందుకు దరఖాస్తుదారులు ఎన్నిపాట్లు పడేవారో అందరికీ తెలిసిన విషయమే. కాని అస్థానంలో అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్యరంగాగారు పోటీచేస్తుండటం, ఎన్నికకు అఖిలభారత ప్రాముఖ్యం ఏర్పడటం వల్ల కాంగ్రెసులో పోటీ చేయడానికి కాంగ్రెసు వాదులెవ్వరూ ముందుకురాలేదు.

రంగాగారితో పోటీచేయడానికి తగిన అభ్యర్థిని ఎంపికచేయుటకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రత్యేకించి ప్రయత్నాలు చేయవలసివచ్చినట్లుంది. మదనపల్లి శాసనసభ్యులు శ్రీ రాటకొండ నరసింహారెడ్డిని కాంగ్రెసు అభ్యర్థిగా నిలబెట్టడానికి ప్రయత్నించి విఫలులైనారట. తర్వాత శ్రీ యన్.పి. చెంగల్రాయ నాయుడు గారిని పోటీకి సిద్ధంచేయడానికి ప్రయత్నించారు, ఆయనకు ఆర్థికబలాలను సంతృప్తికరంగా కలిగిస్తామని అశపెట్టినా, ఆయనకూడ అంగీకరించలేదట. ఆయనకిష్టం లేకపోయినా జిల్లా సంక్షేమ ప్రాముఖ్యాలదృష్ట్యా శ్రీ విశ్వనాథరెడ్డి గారిచేత ఒప్పించి, కడకు ఆయననే కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించారు. చిత్తూరుజిల్లా కాంగ్రెసు వాదులలో పెద్దమనిషి, మంచి వ్యక్తి అనే పేరున్నవ్యక్తి, శ్రీ విశ్వనాథరెడ్డి. కాబట్టి ఆయన అభ్యర్థిత్వనిర్ణయం పట్ల తృప్తికరమైంది. అంతకంటె మంచిఅభ్యర్థి ఆ జిల్లాలో కాంగ్రెస్‌కు లభించడం కష్టమే.

కాని చిత్తూరుజిల్లా కాంగ్రెసు నాయకులలో ఏర్పడిన వైరుధ్యాలు యింకా పూర్తి గా సమసిపోలేదు. కొందరు కాంగ్రెసు వాదులు బహిరంగంగా పైకి కనపించినా, లోలోన విధ్వంసక కార్యక్రమం సాగించడానికి సిద్ధపడి కాంగ్రెస్ వాదులే అభిప్రాయపడు తున్నారు. అక్కడే శ్రీ చెంగల్రాయ నాయుడు గారి సోదరులు, అన్నకుమారుడు యింకా కొంతమంది రంగాగారికి బహిరంగంగా ప్రచారం ప్రారంభించారట. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ నాయకులందరినీ ఒక త్రాటిమీద నడిపించి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విశ్వనాథరెడ్డిని గెలిపించాలనే ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రయత్నం ఎంతవరకు సఫల మౌతుందో చెప్పలేము. ఒకరోజుకి పొత్తుకుదరని శ్రీ చంగల్రాయ నాయుడు, శ్రీ పి. తిమ్మారెడ్డి, మంత్రి శ్రీ బలరామరెడ్డి, జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి ఒక త్రాటిమీద నడుస్తారంటే ఎవరూ నమ్మడం లేదు.

కమ్యూనిస్టులుకూడ కాంగ్రెసు అభ్యర్థికే లభించేట్లున్నాయి. కాని వీరి బలం నియోజకవర్గంలో పరిమితం కాబట్టి వీరి మద్దతు పెద్దగా ప్రయోజనకారికాదట. చిత్తూరు చుట్టుప్రక్కల ప్రాంతాలలో వీరికంటే ద్రవిడ మున్నేట్ర కళగంవారికే మంచిబలం వుంది. వారు ఆచార్యరంగాగారినే బలపరచాలని నిశ్చయించారట. డి. యం. కె. వారికి సుమారు 30 వేల ఓట్లు వుంటాయని కొందరి అంచనా.

ఇంకా ఎన్నికకాలం సమీపించేటప్పటికి పరిస్థితులలో ఎలాంటి మార్పులు వస్తాయో వేచి చూడవలసివుంది. ఇది పార్టీల ప్రతిష్ఠ సమస్య కాదు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి కాంగ్రెస్ గెలుపు ముఖ్యం, రంగా ఓటమి ముఖ్యం. అందువల్ల, ఈ ఎన్నిక పార్టీల ప్రాతిపదికగాకంటే వ్యక్తిగత కట్టుదలతో జరుగుతుంది.

నదీజలాల వివాదం

—ఒక పరిశీలన

> **జి. సి. కొండయ్య**
> (శాసనసభ్యుడు)

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకూ నదీజలాల వినియోగసమస్య చాలా తీవ్రమైనది. మనరాష్ట్రానికేగాక, ఆహారోత్పత్తి దృష్ట్యాకూడా, నిజానికి కృష్ణా-గోదావరి నీటి వినియోగసమస్య దేశానికే అతిముఖ్యమైనది. ఏ దేశమయినా, ఏ దశలోనైనా, ఎంత పారిశ్రామిక విస్తరణ జరిగినా, అభివృద్ధికి కీలకం రాయి, ఆ దేశానికివుండే ఆహారధాన్యాల ఉత్పత్తి ప్రమాణమే. కావున నీలయిన అన్ని సాంకేతిక వసతులను, అవకాశములను వినియోగించుకొని వ్యవసాయికరంగమును అభివృద్ధి చెయ్యవలసివుంది. అన్ని దేశాలలోను, ఏ ప్రణాళిక పరిశీలించినా విశ్వరాజ్యసమితి సాంకేతిక పరిశీలనా రిపోర్టులు యూచినా మనకిదే బోధపడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో తగినంత నీటివసతి, కావలసినంత సారవంతమయినభూమి వున్నది. మొత్తం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారమని పిలువబడుతూంటుంది కూడా. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యాలన్నా దానికి అవసరమైన ప్రాథమిక స్థోమతగా వ్యవసాయం అభివృద్ధి కావలసి వుంది. పురివసతులు, చిన్నచిన్న నీటివసతుల సంగతటుంచి, వ్యవసాయోత్పత్తికి అనివార్యమైన నీటివనరులు, మనకు వున్నవి, కృష్ణా, గోదావరి నదులుమాత్రమే. ఈ రెండు నదులను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమునకు వినియోగించుకొనే ఆందోళన యీనాటిదేమీ కాదు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ఒక భాగంగా యీనదీజలాల సమస్యపై ఆందోళన సాగుతూవచ్చింది.

ఎట్టకేలకు కృష్ణపై నాగార్జునసాగర ప్రాజెక్టు, గోదావరిపై పోలవరం పాదం దగ్గర ఒక రూపకల్పన ఏర్పడింది. 1951 లో యీ నదుల నీటి విభజనపై స్థూలమైన ఒడంబడికలుకూడా జరిగాయి. దీని ఆధారంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకని ముమ్మరంగా సాగిపోతూంది. పోలవరంపాదం ప్రాజెక్టు లేపోయాపోయినని ప్రజలు అశలుపెట్టుకుంటున్నారు. ఇదంతా సమ్మ చేయనిగా అన్నట్లు-యీనదీజలాల సంబంధంపై వివాదం లేగడం, కేంద్రప్రభుత్వం గుజ్జారి

—తరువాయి 10-వ పేజీలో

నేత్రదాత మోదీకి అమెరికా అవార్డు

నేత్రదాత పద్మశ్రీ యం. సి. మోదీని అమెరికాలోని చికాగో లయన్స్ ఇంట ర్నేషనల్ సంస్థ అధ్యక్షుడు, ప్రత్యేక అవార్డుతో సత్కరించారు. రోగపీడితులైన ప్రజలకు డాక్టరు మోదీ చేస్తున్న అమోఘమైన సేవలకు ప్రశంసాచిహ్నముగా ఈసత్కారం జరిగింది.

శ్రీ సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 50 వ జన్మదినోత్సవం విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో వైభవోపేతంగా జరుపబడింది. విజయవాడలో కాంగ్రెసు సోషలిస్టు ఫోరం ఆధ్వర్యాన శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవం త్రివర్ణపతాకాల వైభవ పూరితంగా ప్రారంభమైంది. సాయంత్రం శ్రీ వేమూరి జగన్నాధచంద్రరావు అధ్యక్షతన జరిగినసభలో, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ సంజీవరెడ్డి శక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూ, యువకులు అందరూ శ్రీ సంజీవరెడ్డి గారి అడుగుజాడలలో నడవాలన్నారు. శాసనసభ్యులు శ్రీ పేట బాపయ్య, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజాగారలు శ్రీ సంజీవరెడ్డి సేవలను ప్రశంసిస్తూ మాట్లాడారు.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఆధ్వర్యాన, ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన, శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవసభ జరిగింది. దేశానికి శ్రీ సంజీవరెడ్డి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. సంజీవరెడ్డికి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు. ఆ సందర్భంలో ఆటల పోటీలు జరిగాయి. విజేతలకు అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రిజ్ మోహన్ బహుమతులు పంచారు.

శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవసందర్భంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అభినందన సందేశం పంపారు.

ఆంధ్రకేసరి అస్థినిమజ్జనం

ఆంధ్రకేసరి స్వర్గీయ టంగుటూరు ప్రకాశంపంతులు గారి చితాభస్మాన్ని ఆయన 11 పిండ్ల మనుమడు చిరంజీవి ప్రకాశం 20 తేదీన హైదరాబాదు సంగమంలో కలిపారు. మే 20 తేది స్వర్గీయ ప్రకాశంపంతులు గారి వర్ధంతి.

పై అస్థి నిమజ్జనం, ప్రభుత్వపరంగా, పోలీస్ గౌరవమర్యాదలతో జరిగింది. ఈ కార్యక్రమంలో, పోలీస్ కమీషనర్ శ్రీ యస్. పి. సర్కార్, డిప్యూటీ కమీషనర్ శ్రీ ఆర్. కె. మునుస్వామి, హైదరాబాద్ కలెక్టరు శ్రీ కె. వాసుదేవరావు, జాయింట్ కలెక్టరు, ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ వి. సుందరేశన్, శ్రీ ప్రకాశం పంతులు గారి బంధువులు పాల్గొన్నారు.

—తరువాయి 10-వ పేజీలో

గ్రాము : భారత్. ★ టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

రెడ్డీస్ కాఫీపొడి

భారత్ వక్కపొడి

పేరు - ప్రఖ్యాతి పొందినవి.

—: విక్రేతలు :—

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెనీ,


ట్రంకురోడ్డు — కావలి

కుటుంబ నియంత్రణము



★ ఆపరేషన్ భయములేదు.
★ ఆరోగ్యభంగము లేదు.
★ స్త్రీలు 3 రోజులు ఔషధ సేవ చాలును.
★ గర్భము యెప్పటికి రాదు.

నాగార్జున మూలికాకుటీరం,
మాచర్ల (ఆంధ్ర)



రాపూరుతాలూకా అవసరాలు

—— 0 ——

జిల్లాపరిషత్తు అధ్యక్షునికి పంచాయతీల నివేదన

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారలు 16 తేది రాపూరు విచ్చేసి, రహదారి బంగళాలో విడిది చేశారు. వారికి రాపూరు, రాగణం, సైదాపురం ఫిర్కాల పంచాయతీ అధ్యక్షులు ఆ తేది అవసరాలనుగూర్చి నివేదికలు సమర్పించారు.

రాగణంలో మాధ్యమిక పాఠశాలను పెంచాల్సిందిగా కోరారు. అందుకు పరిషత్తు అధ్యక్షుడు 5 వేల రూపాయలు చెల్లించమని కోరగా, మొదటి సంవత్సరం రెండు వేలు కట్టుటకు అనుమతించారు. అందుకు సమ్మతిస్తూ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నందిమండలం వెంకట్రామా, కాశ్యారామరెడ్డి గారలు అర్జీ వ్రాసియిచ్చారు.

ఊట్లపాలెం, పెదరాజుపాలెం, గండూరుపల్లి, రావిగుంటపల్లి, మద్దెలపూడి పాలిచర్లవారి, పాతర్లపల్లి, లింగసముద్రం, మనగాల వెంకటాపురం, గొట్టిపల్లి గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలను పెంచాల్సిందిగా శ్రీ యమ్. ఆదినారాయణరెడ్డి, కె. సుబ్బేశ్వరరావు గారలు కోరారు. అధ్యక్షుడు ఈ విద్యాసంవత్సరంలోనే వాటిని ప్రారంభించేటట్లు హామీయిచ్చారు.

సైదాపురం ఫిర్కాలలో ముఖ్యమైన ఇరిగేషన్ పనులను ఈసంవత్సరమే ప్రారంభించవలసిందని; తేములచేను, చలపోట్లపల్లి, లింగసముద్రం మైనర్ ఇరిగేషన్ చెరువులను 1962-63 లో చేర్చవలసిందిగా మరొక నివేదికలో కోరారు.

వెంకటగిరి తాలూకా మొత్తం మీద నుండి ప్రారంభమై, చీకవోలుమీదుగా కావచ్చు. మద్దెలపూడివద్ద రాపూరు-గూడూరు రోడ్డును కలుపుతూ; 13వ మైలునుండి గురింతర్ల, కలువాయిమీదుగా చేగపూడివద్ద రాపూరు-పొదలకూరు రోడ్డునుగూర్చి రైతు కాంగ్రెస్ వారు విన్నవించుకోగా, అవసరమైనవి తీసుకొనుటకు హామీయిచ్చారు. రాపూరు-పెంచలకోన రోడ్డును త్వరలో పెంచదలచినట్లు చెప్పారు.

పోకేగుంట, గిలకపాడు, చిరివోలు, మద్దెలపూడి గ్రామాలలో రూరల్ డిస్పెన్సరీలు పెట్టవలసిందిగాకూడా రైతు కాంగ్రెస్ వారు కోరారు.

అధ్యక్షులకు శ్రీ నెల్లూరు వెంకటరెడ్డి గారి విందారగించారు. —ఓ. వి.

వెంకటాచలం సమితి

పంచాయతీసమితి సర్వసభ్య సమావేశం 14 తేది జరిగింది. శ్రీ దశరథరామరెడ్డి అధ్యక్షత వహించారు. సాంఘిక సంక్షేమకార్యక్రమాలను సమితి అజమాయిషీక్రింద నిర్వహించుటకు అర్హులైన సభ్యుల స్థాయిసంఘం ఎన్నిక జరిగింది.

తదనంతరం ఉన్నతవిద్యకై పోతున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టరు శ్రీ సి. రాధాకృష్ణారెడ్డి గారికి సమితి వీడ్కోలు చేసింది. సమితి అధ్యక్షుడు, ... పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ... రెడ్డి గారలు డాక్టరుగారి సేవలనుగూర్చి ప్రసంగించారు. —ఓ. వి.

మాళ్లూరుపేట ఆస్పత్రి

ఈ ప్రభుత్వ ఆస్పత్రి ప్రజలకేమాత్రం ఉపయోగపడుటలేదు. సంవత్సరానికి ఆస్పత్రికి 15 వేల రూపాయల విలువగల మందులొస్తాయి. కాని ఆస్పత్రికి వచ్చిన రోగులందరూ మందులకు అంగడికి వెళ్ళవలసి వస్తున్నారు. ఆ మందులేమవుతున్నవో ఎవరికి ఎరుక? ప్రశ్నార్థకంగానేవున్నది. కాని అధికారులు మాత్రం రోగులతో ... వున్నారు. డాక్టరుగారికి ప్రైవేటు ప్రాక్టీసు 6,7 వరకు వుంటాయి. ఇటీవల ఈ డాక్టరుగారినిగూర్చి సాంఘిక సంక్షేమశాఖకు చెందిన ఒక శ్రీ

—కొరవ 11-వ పేజీలో

పశువైద్యం

పాల శేర్లుకు చికిత్స

పొదుగువాపు, చను రంధ్రాలు పూడిపోయినట్లుండి, చనులనుండి పాలు రాని ఆ పాడి పశువుల పొదుగువాపు (పాలశేర్లు) అనే అంటువ్యాధి సంక్రమించిందని తెలుసుకోవాల్సి వుంటుంది. ఈ వ్యాధిసోకిన పశువులు చాల తక్కువగా పాలనిస్తాయి. అవిచ్చే పాలు కూడా చాల పలుచగా వుంటాయి. ఈ వ్యాధిసోకిన పశువుల పాలను వినియోగించుట చాల అపాయకరమని చెప్పవలసి వుంటుంది.

బొంబాయి రాష్ట్రంలో యీ 'పొదుగు వాపు' వ్యాధినిగురించి పరిశీలన చేయగా, సరియైన ఆరోగ్యకరమైన పద్ధతుల ననుసరించి, సరియైనవిధంగా చికిత్స చేసినట్లయితే ఈ వ్యాధి నుండి పాడిపశువులను తేలికగా రక్షించవచ్చునని తెలియవచ్చినది.

ఈ వ్యాధి ముదరకముందే, ప్రాథమిక దశలోనే, పెన్సిలిన్ మందును రోజుకు 50,000 నుండి 10,00,000 ఇంటర్నేషనల్ యూనిట్లచొప్పున ఎక్కించినా మూడు, నాలుగురోజులపాటు యిచ్చినా ఈ వ్యాధి తేలికగా నయమైపోతుంది. కాబట్టి ఈవ్యాధి ముదరకముందే, జాగ్రత్తపడి మందుయిచ్చిన, పశువులను చాలవరకు రక్షించుటకు వీలవుతుంది. వ్యాధిముదిరినతర్వాత ఆ పశువును రక్షించుట అసాధ్యమైనపని. తీవ్రవ్యాధికి గురియైన పశువులను దొడ్డిలో వుంచుకోకుండా దూరంగా, ప్రత్యేకంగా వాటిని ఉంచుటకు ... సరియైన మార్గం. లేకపోతే ఆరోగ్యంగావున్న పశువులకీవ్యాధి సంక్రమిస్తుంది.

'పెన్సిలిన్' ఇంజెక్షను యిప్పించడమేగాక పొదుగును రోజూ వేడినీటితో శుభ్రంగా కడగాలి. కొంచెం కర్పూరతైలం మాత్రం కలిపి, పొదుగుమీదరాసి, తర్వాత, వేడినీటిలో ఆవిరిపెట్టిన పశువుకెంతో ఉపశమనం కలుగుతుంది.

పాఠశాలల వార్షికోత్సవాలు

గృహవసతి, ఉపకరణాలు లేని ఉన్నతపాఠశాలలు

—*—

వార్షికోత్సవ సభలలో హెడ్మాస్టర్ల ప్రస్తావన

పెద్దపవని

భద్రాపు ఉన్నతపాఠశాల వార్షికోత్సవము 7 తేది జరిగింది. కావలి జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. కావలి హైస్కూలు తెలుగుపండితుడు శ్రీ పడాల రామమూర్తి ప్రసంగించారు. హెడ్మాస్టరు శ్రీ కె. సీతారామరావుగారు వందన సమర్పణం గావిస్తూ, స్కూలుకు గృహవసతి, ఉపకరణములు, పోస్టులను సమకూర్చవలసిందిగా కమిటీవారికి విజ్ఞప్తిచేశారు. —జి. నారాయణమూర్తి.

నార్తురాజుపాళెం

శ్రీ పూ... సంస్కృతోన్నత పాఠశాల వార్షికోత్సవం 7 తేది వైభవంగా జరిగింది. జిల్లాపరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. యస్. సచ్చిదానందరావు అధ్యక్షత వహించారు. పరిషత్తుకార్యదర్శి శ్రీ బి. లక్ష్మీనారాయణ విద్యార్థులకు హితవుచెప్తూ ప్రసంగించగా, పరిషత్తు సభ్యుడు శ్రీ కోమూరు శ్రీనివాసులురెడ్డి బహుమతులు పంచారు.

ఈ సందర్భంలో హెడ్మాస్టరు శ్రీ రాఘవ సీతారామయ్య ఉపన్యసిస్తూ స్కూలుకు పోస్టుల పోషణ కల్పించవలసిందిగా కోరారు. పల్లెటూర్లలో హైస్కూల్లుపెట్టి ఉపాధ్యాయులను యిబ్బందులపాలు చేస్తున్నారని, మహాత్మాగాంధీపురంవలె ప్రతిపూరికీ కొత్త సూళ్లా రెడ్డి పోషణలు లభ్యంగావడం కష్టమని, ఏమైనా స్కూలుతోపాటు టీచర్లకు ఇండ్లు కట్టించడం అవసరమని శ్రీ సీతారామయ్య సూచించారు. పరిషత్ హైస్కూలుకు, పరిషత్తు సర్వశిక్షలో, ఒక్కో ఆకరీలక సాహితిని పెట్టాలని, ఉపాధ్యాయుల అర్హతలు చిన్నగాని తొలగిపోవలసినగూడా వారు పెరిగిబున్నారు. హెడ్మాస్టర్లకు విస్తృతాధికారాలు అవసరమని కోరుతూ, టీచర్లకు పెంచేట్లుగా జీతాలు నిర్ణయించకపోతే, ఇంకొన్నెంట్లు నిలిపివుంచవలసివుందని, ఈ కోరికలన్నీటిని ప్రభుత్వం దృష్టికి తేవలసిందని హెడ్మాస్టరు విజ్ఞప్తిచేశారు.

సభాకార్యక్రమాన్ని నడిపిన పోలంరెడ్డి శ్రీనివాసులు, పిల్లల గంధర్వ పాత్ర అభినయించిన ఎల్. శేషమ్మ, విద్యార్థి రాఘవరామమూర్తి - ఈ యిద్దరు విద్యార్థులు రజిత పతకాలతో సన్మానించబడినారు. —ఒక విద్యార్థి.

పాతకమూరు

డి. యం. యస్. హైస్కూలు వార్షికోత్సవము 5 తేది జరిగింది. పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీనారాయణ అధ్యక్షతవహించారు. తాల్లూరు సమితి ప్రెసిడెంటు శ్రీ బి. శ్రీరాములు, శ్రీ అప్పలాచార్యులు, హెడ్మాస్టరు శ్రీ జి. వెంకటరమణయ్య గారలు ప్రసంగించారు. —పి. వి.

వెలిగండ్ల

హైస్కూలు వార్షికోత్సవం 4 తేది

—కొరవ 8-వ పేజీలో

పాటిమట్టి పనిలేదు!

మీ పొలాలకు పాటిమట్టి అవసరంలేదు. ఆ కొరతను మా ఎముకల పిండి మిదుమిక్కిలిగా తీర్చగలదు.

భూమి సత్తువకు - అధిక పంటకు

— మా —

ఎముకలపిండి—ఎముకలజవ—నాగలివార్కు

ప్యాడీమిక్చర్లు వాడండి

ప్యారీ కంపెనీ వారి

సూపర ఫాస్ఫేట్ - బోనుమాపరు - అమ్మోనియం ఫాస్ఫేటు గూడా మా వద్ద దొరకును.

వీటిని కొడవలూరులో మా మిల్లువద్దగాని - నెల్లూరులో మా ఆఫీసువద్దగాని పొందవచ్చును.

ఆంధ్ర బోన్‌మిల్లు కంపెనీ

ఫ్యాక్టరీ : కొడవలూరు

ఆఫీసు : స్టోన్‌హౌస్‌పేట (రేబాలవారిసందు) నెల్లూరు

టెలిఫోన్ : 67.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శ్రీ ఏ.సి. రాక

రాష్ట్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 24 తేది ఉదయం హైదరాబాదునుండి కారులో నెల్లూరు విచ్చేసారు. ఆనాటి ఉదయం డాక్టరు యం. వి. కృష్ణారెడ్డిగారి కుమార్తె వివాహానికి; సాయంకాలం నెల్లూరు జాతీయ మండలి పశ్నావానికి హాజరై, రాత్రి తిరుపతికి పోయారు.

తిరిగి ఈరోజు (25 తేది) రాత్రి నెల్లూరుకు రాగలరు.

26 తేదీ జిల్లాపరిషత్తు కార్యాలయంలో జిల్లా నీటిపథకాలు, విద్యుచ్ఛక్తి అవసరాలను గూర్చి జరుగు సమాలోచనలలో పాల్గొందురు. ఆనాటి సాయంకాలం పాడలనూరుకుపోయి ఆ తాలూకా ఇరిగేషన్ అవసరాలను గూర్చి ఇంజనీర్లు తదితర అధికారులతో సంప్రతింపులు జరిపెదరు.

27 తేది నెల్లూరు మునిసిపాలిటీ మంచినీటి పథకం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొందురు.

28 తేది రాత్రి మెయిల్‌లో తిరిగి పోయెదరు.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య

మునిసిపాలిటీల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు 27 తేది ఉదయం నెల్లూరువిచ్చేసి, మంచినీటి పథకానికి ప్రారంభోత్సవం జరిపి, పట్టణ అభివృద్ధి పథకాలపై కౌన్సిలర్లతో సమాలోచించెదరు.

28 తేది ఉదయం విజయ మహల్‌లో 'ఆరాధన' చిత్ర శతదినోత్సవ సభకు అధ్యక్షత వహించి, మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ పోయెదరు.

మీర్ అహమ్మద్ అలీఖాన్

కమర్షియల్ టాక్సుల శాఖామాత్యులు శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ 24 తేది నెల్లూరు వచ్చారు. మధ్యాహ్నం జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర రెడ్డిగారితో కలిసి కృష్ణపట్నంరేవు నిర్మాణ కార్యకలాపాలను చూచివచ్చారు. రాజమహల్‌లో శ్రీ ఏ.సి. ని కలుసుకొన్నారు. ఈరోజు ఉదయం కారులో విజయవాడకు పోయారు.

ఘోరమైన లారీప్రమాదం: ముగ్గురుచావు: 38కిగాయాలు

21 తేది పాలిచెర్ల కాలువ వద్దనుండి 50 మంది కూలీలతో కావలికి పోతుండిన ఏ. పి. ఎన్. 5451 లారీ టపాతో ప్రతికూల ప్రయాణం సమీపంలో బోల్తాకొట్టింది. అప్పటికప్పుడే ఒకరు మరణించారు. హాస్పిటల్లో ఇద్దరు చనిపోయారు. గాయపడిన 38 మందిలో యిప్పుడు 26 మంది చికిత్స పొందుతున్నారు. మిగతవారు చేతులు కాళ్లు విరిగి ఇళ్ళకు పోయినవారు. ఈ క్షతగాత్రుల మూల్గులతో పెద్దాసుపత్రి అంతా విషాదభరితమైనది.

తలుపులు తెరిచి ఉంచే ఏర్పాట్లు లేవు. ఇప్పుడు డిప్యూటీ సూపరింటెండెంటుగా వచ్చిన శ్రీ ... పాల్గొన్నారు. ప్రతిరోజు అలాంటి వారి ప్రతికూలతను ఆయన గౌరవంగా ఖండించారు.

డి. యం. ఓ. తోపాటు పెద్దాస్పత్రి డాక్టర్లందరూ మంచి ప్రశంసనీయమైన సేవ చేశారు.

కమ్మపాళెంలో రెండు హత్యలు

కోవూరు తాలూకా కమ్మపాలెంలో 18 తేది ఉదయం అనుమాన అక్రమసంబంధం అనుకున్న కారణంగా తన అవివాహిత తమ్ముడు రామకృష్ణయ్యను, తన మేనమామ నాగాపరపయ్యను కత్తితో పొడిచి హత్యచేసాడు.

రామకృష్ణయ్యకు పాముకాటు తగిలినా, వరుసకు వచ్చి అడ్డుపడలేదని అంటూ అక్రమసంబంధం ఆరోపించినట్లు పోలీసుల వద్ద, ఇరువురూ అప్పటికప్పుడే మరణించారని తెలుస్తున్నది.

ఆస్తి వివాదమే ఈ దారుణహత్యలకు కారణమంటున్నారు. అక్రమసంబంధాలను ఆ గ్రామమువారు తన హ్యాండ్‌లో వుంచుకొని, పోలీస్ వచ్చేవరకు కాపాడి అప్పగించారట.

గూడ్సు—ట్రాక్టరుఘర్షణ: డ్రైవరు దుర్మరణం

ఈ రోజు (25 తేది) తెల్లవారు 5.40 గంటలకు కోవూరుకు వుత్తరంగావున్న రైల్వే లెవల్ క్రాసింగువద్ద రైలుకమ్మీలను దాటుతుండిన ట్రాక్టరుతో గూడ్సు గుద్దుకున్నదని ట్రాక్టరు నుగ్గునుగ్గు కాగా, దానిడ్రైవరు దారుణంగా చనిపోయాడని తెలుస్తున్నది. ఈ ట్రాక్టరు (ఎ. పి. యన్. 1842) కొవ్వూరు వాస్తవ్యులు శ్రీ వెంకటరెడ్డిగారిదట.

పంకజాక్షమ్మ కాలధర్మం

శ్రీ మేకపాటి దశరథరామిరెడ్డిగారి ధర్మపత్ని, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి సోదరి అయిన శ్రీమతి పంకజాక్షమ్మ 18 తేది కాలధర్మం చెందారు. ఆమెవయస్సు 63 సంవత్సరాలు.

ఆమె తన మరణానంతరం 20 వేల రూపాయలు దానధర్మాలకు వ్రాసిందట.

శ్రీ దశరథరామిరెడ్డిగారికి, పంకజాక్షమ్మ గారి ఆత్మబంధువులకు మా సానుభూతి.

ఈశ్వరరెడ్డి అకాలమరణం

అల్లూరు శ్రీ మోకలపాటి వెంకటపతిరెడ్డి కుమారుడు, శ్రీ బెజవాడ శివకోటారెడ్డిగారి మేనల్లుడు శ్రీ ఈశ్వరరెడ్డి తన 34వ ఏట అకాల మరణానికి గురియైనాడు. భార్య, ముగ్గురు బిడ్డలుగలరు.

వారి కుటుంబానికి మా సానుభూతి.

కొత్రావారి 'కోతి'వార్త

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, ఆంధ్రపత్రిక విలేఖరి శ్రీ కొట్రా ఆదిశేషయ్య ఒక నిరాధారపు వార్తతో అనవసర సంచలనాన్ని, విచారాన్ని కలిగించారు.

నెల్లూరు పెద్దాసుపత్రిలో ఒక కోతి ప్రసవించిన కాలుసూయానికి బిడ్డను ఎత్తుకొనిపోతుండగా, ఆబిడ్డతల్లి అరచిందని, ఆ అరుపువిని ఒక వర్కరమ్మ కోతిదగ్గరనుండి ఆ బిడ్డను లాక్కొంటా లాగిలాగి ప్రమాదాన్ని తప్పించిందని, ఆబిడ్డకి అన్నీ కూడా గాయాలు మహా వ్యాపారులని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని శ్రీ ఆదిశేషయ్య పి. టి. ఐ. కి వార్త పంపాడు. అది దేశమంతా అన్ని పత్రికలలో ప్రకటితమైంది.

శ్రీనివాసర్తి మేము డి. యం. ఓ. ను, ఆ సంఘటన జరిగినదని చెప్పబడిన వార్డులో డి.యం.ఓ. ఇనాచార్జిలోవున్న ఎ.డి.యం. ఓ. శ్రీ శాస్త్రిగారిని, లేడీడాక్టరును, నర్సులను విచారించాము. ఆ బిడ్డకు సంబంధించిన వారినికూడా విచారించాము. మేమేగాదు హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, మెయిల్, డక్కన్ క్రానికల్ వగైరా దినపత్రికలవిలేఖరులుకూడా విచారించారు. బిడ్డను కోతి ఎత్తుకొనిపోవడంగాని, నర్సుచేత రక్షింపబడటంగాని కేవలం కట్టుకథ అని తేలింది.

ఆ బిడ్డకు వరుసకు బంధువైన శ్రీ సి. బాలకృష్ణారెడ్డి ఆ సంఘటనను గూర్చి యిలా చెప్పారు—"ఈ వార్త కేవలం అసత్యం. హాస్పిటల్ ఆవరణంలో తిరుగుతుండిన ఒక కోతి మాత్రంగా వార్డులో ప్రవేశించింది. ఆ సమయంలో బిడ్డ నిద్రపోతున్నది. తల్లి వరండాలోవున్నది. కోతి వార్డులో ప్రవేశించడంచూచి, బిడ్డకేమైనా చేస్తుందనే భయంతో తల్లి కేకపెట్టింది. వార్డులో ప్రవేశించిన కోతి బిడ్డజోలికిపోలేదు. అక్కడుండిన ఒక రొట్టెను తీసుకొని పారిపోయింది. ఈ స్వల్పవిషయాన్ని అతిశయోక్తులతో కల్పించి పత్రికలలో ప్రకటించడం దురదృష్టకరం", ఈ బాలకృష్ణారెడ్డికి ఆ బిడ్డ తల్లి మరదలవుతుంది. ఆమె నెల్లూరులో శ్రీ బాలకృష్ణారెడ్డి గారి ఇంటిలో వుంటున్నదట.

వాస్తవం యిది. బిడ్డకంటాక్లను, హాస్పిటల్ అధికార్లకు తెలియకుండా, ఆదిశేషయ్యగారికీవార్త ఎట్లాతెలిసిందో వూహాతీతం. గుంటూరు హాస్పిటల్ శిశు-సంఘటన సంచలనం కల్గించిందిగదా అని, తాను కోతి సంఘటనతో సంచలనం కల్గించి అధిక్యత పొందదలచాడో; లేక 'ప్రెస్'కు బయలు 'బిడ్డ' అనుకొన్నాడో ఏమో తెలియదు. ఏమైనా యిది నిరాధారము; నమ్మకూడనిది.

దినపత్రికలన్నీ ఈ సంఘటనను ఖండించినవి. డి. యం. ఓ. గారుకూడా ప్రభుత్వానికి, పత్రికలకు యథార్థవిషయాలను తెలియచేసారట.

బాధ్యతగల ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా వంటివార్తాసంస్థలకు ఇలాంటి బాధ్యతారహితమైన వార్తలందడం, అవి దేశవ్యాప్తంగా ప్రచారం కావడం విచారకరం.

దోమల బాధ

వ్యర్థానికి - వర కాదికి ఎంతకేదావుందో, నెల్లూరులో పగలూ రాత్రీ అంత రేడావున్నది. నల్లులబాధతో, ఎండ వుక్కతో, రాత్రులందుదోమలతోడై పౌరులను వుక్కిరిబిక్కిరి చేస్తున్నవి. టవునులో దోమ సంహారం మందులు పిచికారి, వాటిలోని కల్మషం గొట్టుకపోనిచ్చే, ఈ బాధ తొలగడు. కమీషనరు పి.డబ్ల్యు.డి. వారికి ప్రాస్తిరి శ్రీవల్ల చెర్లో సిబ్బందినున్నారట. ఇక పౌరులు నిద్రలోనాయి వ్యాధులకు గురికావలసిందేనా?

నెల్లూరు సినిమాలు

శేషమహల్: భీష్మ

రంగమహల్: పెళ్లి కానుక

న్యూటాకీస్: Conspiracy of Hearts

విజయా: స్వర్ణగౌరి

కనకమహల్: మంచిమనసులు

న్యూటాకీస్: A time to love A time to die

శ్రీ కృష్ణాలు: భాగ్దాద్ గజదొంగ

విజయమహల్: ఆరాధన

శాంతి: సంతోష్ (హిందీ)

వెంకటేశ్వర: దక్షయజ్ఞం

విజయలక్ష్మి: భాగ్యవంతులు

శ్రీ రంగనాధ యాత్రా స్పెషల్

50 రోజులు: కాశీ-బదరి-కాశ్మీర్ (రాజస్థాన్) జయపూర్-అజ్మీర్‌యాత్ర

22-6-62 తేది నెల్లూరినుండి బయలుదేరును

3-వ తరగతి రైల్వేటిక్కెట్టు - రాజస్థాన్ - మిటరుగేజి చార్జీలు

భోజనం, కాఫీ-ఫలహారములతోసహా రూ. 375 లు

ముఖ్యగమనిక:- ఉత్తరదేశము, కాశ్మీర్ దర్శించుటకు జూన్—జూలై మాసములయందు యొక్కువ యెండ లు వర్షములులేక అనుకూలమైన వాతావరణ ముండును. టూరిస్టు స్యాకేజీయందు విశాలమైన బల్లలు - స్నానపుగదులు - వంటగదివుండును. నకాలమునకు భోజన సదుపాయములు ఏర్పాటుచేయుటకు వీలున్న స్పెషల్ స్యాకేజీయందు ప్రయాణము చాల సుఖముగా వుండును.

వివరములకు:- కె. కన్నయ్య, 21/352, దాడివారివీధి - నెల్లూరు

గ్రాము : రవికాఫీ. ఫోన్ : 310 P. P.

ఉండేమజా అంతా వీటి రెంటిలోనే

స్పెషల్

రవి - కాఫీపొడి

రవి - వక్కపొడి

(Cent percent Pure)

ఒకమారు వాడండి - చవిజూడండి - ఆనందించండి.

**** చిల్లర వ్యాపారస్తులకు మంచి కమిషన్ ****

రవి కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

సమితి ఎన్నికలు ★★

★ బుచ్చి కోఆప్షన్‌లో దొడ్లవారి విజయం
★ చినక్రాక :"ఇది నాప్రతిష్టాసమస్య"-ఎ. సి. వైఖరి
★ వరికుంటపాడు స్వతంత్రపార్టీ చేజిక్కింది
★ కవిగిరి కాంగ్రెస్‌గిరి అయినది
★ సూళ్లూరుపేటలో రామకృష్ణారెడ్డివర్గం గెలుపు

బుచ్చిరెడ్డిపాలెం

కోఆప్షన్‌లో అధ్యక్ష పదవికి శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి తరఫునవారే ఎన్నికైనారు. వీరి అభ్యర్థులకు 15, మేకపాటి వారి వర్గీయులకు 12 ఓట్లు వచ్చాయి. దొడ్లవారి తరఫున ఓటు చేసినవారిలో స్వతంత్రుడైన ఇద్దరు వార్డు సభ్యులు మహోద్రేకంగా వున్నారు.

ఎన్నికైన సభ్యులు:- (1) శ్రీమతి పులి ఇందిరమ్మ (కంచేడు) (2) శ్రీమతి పి. కృష్ణవేణి (బుచ్చి డాక్టరు సీతారామరావుగారి సతీమణి) (3) షేక్ కాశీమ్ (కమ్యూనిస్టు కాంగ్రెస్ అభ్యర్థి) (4) మారంగి వెంకటయ్య (మినగల్లు) (5) ధనకాటి వెంకయ్య (కంచేడు) (6) దొడ్లా రెడ్డి రామచంద్రారెడ్డి (పెనుబల్లి).

కోఆప్ట్ అయిన సభ్యులతో కలిసి దొడ్లవారి బలం 21 కి పెరుగుతుంది.

ఈ ఎన్నికలో దొడ్లవారికి ఆనంవారి సహకారము, కమ్యూనిస్టుల సహాయము లభించినవి. శ్రీ బెజ్జవాడ రామచంద్రారెడ్డి పాతధోరణి, కృషి మేకపాటివారికిట్లు వుండేదటగాని, స్వతంత్రపార్టీలోని యితరుల ఒత్తిడివల్లనూ, లేక తన అనుచరులలో రామచంద్రారెడ్డిగారి పట్ల వచ్చిన పరివర్తనవల్లనో, లేక మరేకారణం వల్లనో, అది సహాయపడలేదు. కనుక బెజ్జవాడవారు చెప్పినట్లు పోకాపని చెప్తుండిన సిద్ధిపురం అభ్యర్థులు కూడా వారి అభీష్టానికి వ్యతిరేకంగా చేసినట్లుంది.

కమ్యూనిస్టులు గత జనరల్ ఎన్నికలలోనే గాక, ఆ నియోజక వర్గంలో అన్ని విషయాలలో దొడ్లవారితో కొంత సహకరించినట్లుంది. కమ్యూనిస్టులలోకూడా రెండు వర్గాలున్నవని, కాంగ్రెస్ కార్యకర్త తిక్కవరపు దొడ్లవారితో కలయికకు సుముఖులు కారని, మేకపాటివారు కొందరు నమ్మిస్తుండిపోతే ఆ పార్టీకి చెందిన ఇరువురి అభ్యర్థుల సహాయం వారికి లభించివుండేదని అంటారు.

బుచ్చి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసిన శ్రీ ధనకాటి వెంకయ్య, ఈ ఎన్నికలో దొడ్లవారికి చేయూతగా ఉండడం విశేషం. ఆయనకు వీరి అభ్యర్థిత్వ సమస్య చర్చకువచ్చినప్పుడు, ఏపార్టీకి చెందని గౌరవనీయుడైన ఒక వ్యక్తి, చెప్పిన విషయం యథార్థమని యిప్పుడు నమ్మవలసి వస్తున్నది. శ్రీ వెంకయ్యను అభ్యర్థిగానిర్ణయిస్తే, అతను ప్రతికక్షం వారితో లాలూచీపడి తనకు నియోజకంలో ఇతరులకు వీలులేకుండా వారి ఎన్నికకు అవకాశం కల్పిస్తాడని ఆనాడు వారన్నమాట. ఈ ఎన్నికలో అతని వైఖరి ఈ వెంకయ్య వైఖరే నిదర్శనమని కూడా అంటారు.

ఏమైనప్పటికీ మేకపాటివారికి ఆ నియోజకవర్గంలో యిది రెండవ అపజయం. దొడ్లవారి కుటుంబాలలోవున్న పోరు, వేరువ

శత్రుత్వ పరిస్థితుల వాతావరణాలు, మేకపాటి వారి కుటుంబాలలో వ్యగ్రం. దాని ఫలితమేయిది.

అధ్యక్ష ఎన్నిక 29 తేదీ జరుగుతుంది. దొడ్లవారి తరఫున శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారే అభ్యర్థిగా వుంటారట. మేకపాటివారి అభ్యర్థి కూడా వుంటారా?

చినక్రాక

ఇక్కడ శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు వర్గం విజయం పొందింది. ఎన్నికైనసభ్యులు:- 1. కామం రత్నమ్మ (తుర్రకుంట), 2. వరలక్ష్మమ్మ (కొండాపురం), 3. కాకాణి వెంకటేశయ్య (అన్నవరం), 4 గుత్తి వెంకయ్య (కూర్మపురం), 5. వసుధాటి మాలకొండారెడ్డి (జలదంకి), 6. రామా చెంచయ్య (గాయిపేట). వీరికి వరుసగా 24, 25, 25, 26, 22, 22 ఓట్లు వచ్చినవి వచ్చాయి.

ఇలాన్ని బట్టి ఆయితే శ్రీ కొండపనాయుడే అధ్యక్షుడు కావలసి వుంటుంది. కాని, ఏ.సి. యింకా నరసపనాయుడికి ఆశకల్పించినట్లుంది. ఇది తన ప్రతిష్టకు సంబంధించిన సమస్యఅని, నరసపనాయుడు గారిని అధ్యక్షుడుగా ఎన్నుకోవలసిందిగా శ్రీ ఏ.సి తనసన్నిహితులద్వారా చెప్పించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. కాని శ్రీ ఆనం సంజీవరెడ్డి వైఖరిలో మార్పు వున్నట్లులేదు. శ్రీ ఏ. సి. మాట చెల్లకుండాలో, లేక సంజీవరెడ్డి పట్టుదల నెగ్గుతుందో చూడవలసివున్నది.

మాకు నమ్మకంగా ఒకటి రెండు మార్గాలనుండి తెలుస్తున్నదానినిబట్టి, శ్రీ ఏ. సి. హృదయపూర్వకంగానే శ్రీ నరసపనాయుడు ఎన్నికను కోరుకుంటున్నాడని, ఇలాంటి కొన్ని విషయాలలో శ్రీ ఏ. సి-సంజీవరెడ్డి మధ్య విభేదాలు పొడసూపినమాట వాస్తవమేనని తెలుస్తున్నది.

వరికుంటపాడు

ఇక్కడ స్వతంత్రపార్టీ విజయం పొందింది. శ్రీ ధనెంకుల నరసింహంగారి అభ్యర్థులు అధ్యక్ష ఆరుఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

ఎన్నికోబడిన సభ్యులు:- (1) కేసూరి తిరుపతమ్మ, (2) దేవరాని వెంకటలక్ష్మమ్మ, (3) చింతంరెడ్డి పీరారెడ్డి, (4) రాళ్లపల్లి వెంకటరత్నం, (5) భాగ్యవరపు సుబ్బమూర్తి (6) గొల్లపల్లి వెంకటకొండయ్య.

గెల్చినవారికి 20, ఓడినవారికి 14 వంతున ఓట్లువచ్చాయి. గెల్చినవారిలో ముఖ్యులు కొలాకా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ చింతం రెడ్డి పీరారెడ్డి:- ఓడినవారిలో ముఖ్యులు తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రామిరెడ్డి, శ్రీ కోవి జనార్దనయ్య నాయుడు.

అధ్యక్షుడుగా శ్రీ ధనెంకుల నరసింహం ఎన్నికగలరు.

కవిగిరి

